1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

మంగళవారం | జనవరి 28. 2025 | www.navatelangana.com

అగ్రికల్చర్ డాక్టర్ల క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో, సోమవారం జిల్లా కలెక్టర్ విజియెందిర బోయి చేతుల మీదుగా తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ డైరీ మరియు టేబుల్ క్యాలెండర్ ను అడిషనల్ కలెక్టర్లు ,జిల్లా అధికారులు, చైర్మన్‌వెంకటేష్ , వైస్ చైర్మన్ ఆంజనేయులు జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాసులు తో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కృష్ణ కిషోర్, ట్రెజరర్ రాజేంద్ర అగర్వాల్,అసోసియేట్ అధ్యక్షులు కిరణ్ కుమార్, వ్యవసాయ అధికారులు నరేందర్, ప్రదీప్ కుమార్, రాజేష్ ఖన్నా, శివకుమార్, సిద్ధార్థ, మహిళా మహిళా కార్యదర్శిలు ఇష్రాత్ సుల్తానా, బ్యూలా, చంద్రిక మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నూతన నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ మండల సింగమగుడా గ్రామపంచాయతీ నివాసి అయినా సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావట్ శ్రీనివాస్ నాయక్ చేతుల మీదుగా బాలానగర్‌లోని తన నివాసగృహంలో సోమవారం నవ తెలంగాణ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ చందర్, మిత్రుల తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలి: సీపీఐ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్ కోరారు. సోమవారం షాషాబ్ గుట్ట ఏరియా మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా 6' గ్యారంటీ లు అమలు చేయాలని ఈనెల 26 నుండి ప్రారంభమైన ఇందిరమ్మ ఇల్లు ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు పెన్షన్స్ పంపిణీ పథకంలో భాగంగా అర్హులైన నిరుపేదల కె సంక్షేమ పథకాలు మహిళలకు 2500 అందించే విధంగా ప్రభుత్వము పారదర్శకతతో గ్రామసభలలో లబ్దిదారుల జాబితాను ప్రవేశపెట్టాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి రాము , మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కే.పద్మావతి,మాధవి,డబుల్ బెడ్ రూమ్ ఏరియా కార్యదర్శి గౌలి ఆనంద్ టీచర్స్ కాలనీ ఏరియా కార్యదర్శి శ్రావణ్ కుమార్ మాజీ నాయకులు మహేష్ మహిళా సమాఖ్య సభ్యులు ,సత్యమ్మ , %వీ%.జ్యోతి, గీతమ్మ, కొలిమిపద్మమ్మ, లక్ష్మి కళ,అరుణ,అంజమ్మ, వరలక్ష్మి,రహమతిబేగం ,తదితరులు పాల్గొన్నారు

ఫీజు చెల్లించి తేదీ జనవరి 30

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదువుతున్నటువంటి డిగ్రీ ప్రథమ, ద్వితీయ ,తృతీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించడానికి ఆఖరి జనవరి 30, ఉందని కోఆర్డినేటర్ డాక్టర్ చింతల కిషోర్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.. అదేవిధంగా 500 రూపాయల పెనాల్టీ తోటి ఇది చెల్లించడానికి ఆఖరి తేదీ 15 వ తేదీ వరకు ,అపరాధ రుసుము తోటి 1000 /- వెయ్యి రూపాయల పెనాల్టీ తోటి ఫిబ్రవరి వరకు పరీక్ష పీజీ చెల్లించడానికి అందరికీ అవకాశం ఉన్నది కావున కావున డిగ్రీ అంబేద్కర్ యూనివర్సిటీలో చదువుతున్నటువంటి విద్యార్థులకు తెలిపారు. డిగ్రీ ఫస్ట్ (1)సెమిస్టర్ ,థర్డ్ (3)సెమిస్టర్ ,ఫిఫ్త్(5) సెమిస్టర్ పరీక్షలు మార్చి 1 నుంచి ప్రారంభం ప్రారంభమవుతాయని తెలిపారు. విద్యార్థులు అందరూ పరీక్ష పీజును చెల్లించి సకాలంలో పరీక్షలకు సన్నద్ధం కావలసిందిగా మరియు ఉత్తీర్ణత శాతాన్ని పెంచుకోవాల్సిందిగా , డిగ్రీ పాసై భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సేవలను సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

పేరూరు పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత...



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

కౌకుట్ల మండల పరిధిలోని పేరూరు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు చెందిన1994-95 ఎస్ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం తము చదువుకున్న పాఠశాలకు ఉపాధ్యాయుల కోరిక మేరకు రేకుల షెడ్యూల్ ఏర్పాటు చేశారు.ఒక లక్ష రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్ ను గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ,టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొత్త అరవింద్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ... పేరూరు జడ్.పి.హెచ్.స్ పాఠశాలకు చాలా ప్రాముఖ్యత ఉందని, 1950లో ప్రారంభమైన ఈ పాఠశాలలో ఎంతో మంది పూర్వ విద్యార్థులు తమ ప్రస్థానాన్ని ప్రారంభించి ప్రస్తుతం ఎన్నో ఉన్నత శిఖరాలు అవరోధిస్తున్నారని తెలిపారు. ఇలాంటి పాఠశాలలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.పాఠశాల అభివృద్ధి కొరకు పూర్వ విద్యార్థులు చేయి చేయి కలిపి సహాయాన్ని అందించడానికి ముందుకు రావాలని అప్పుడే ఈ పోటీ ప్రపంచంలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు మేలు జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అశోక్ కుమార్, పూర్వ విద్యార్థులు ఆర్‌బిరాజు, సుదర్శన్, యాదవ సాగర్, మన్నెంకొండ, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

వ్యభిచార గహంపై పోలీసుల దాడి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వ్యభిచార గహంపై సోమవారం గద్వాల పట్టణ పోలీసులు దాడులు చేశారు.గద్వాల పట్టణంలోని బసవన్న చౌరస్తా సమీపంలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు గద్వాల పట్టణ ఎస్ఐ కళ్యాణ్‌రావు ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి అకస్మికంగా దాడులు నిర్వహించారు.ఈదాడిలో కడపజిల్లా కు చెందిన నిర్వాహకుడితో పాటు,అనంతపురం జిల్లా ధర్మవరంకు చెందిన ఓ మహిళ, కర్నూల్ జిల్లాకు చెందిన మరొక మహిళ దొరకగా ముగ్గురిని అరెస్ట్ చేశారు. చేసి వారి వద్ద ఉన్న 7 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించండి:కలెక్టర్

నవతెలంగాణ -మహబూబ్ నగర్



ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అదేశాలను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో వివిధ శాఖల అధికారులను సమావేశ పరచి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండ ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యలపై దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి తగు సూచనలు ఇవ్వాలని చెప్పారు, శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం లో సోమవారం వివిధ శాఖలకు సంబంధించి ప్రజల నుండి 65 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు.ప్రజావాణి కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తెగుళ్లతో తగ్గిన దిగుబడి

ఈ ఏదాడి యాసంగిలో వేరుశనగ సాగుచేసిన రైతుల ఆశలు గల్లంతయ్యాయి. గతేడాది మాదిరిగా దిగుబడి, ధర ఉంటే కొంత లాభాలు పొందవచ్చని ఆశించారు. కానీ వాతావరణం లో మార్పుతో పంట మొదటి నుంచే తెగుళ్ల బారిన పడింది. తెగుళ్ల నుంచి పంటను కాపాడుకునేందుకు వివిధ రకాల మందులు పిచికారి చేశారు. దీంతో పెట్టుబడి ఖర్చులు పెరిగినా దిగుబడి మాత్రం తగ్గిపోయింది. రాత్రింబవళ్లు కష్టపడితే వచ్చిన పంటను మార్కెట్‌కు తీసుకెళ్తే వ్యాపారులు తేమశాతం పేరుతో ధరలు తగ్గించడంతో అప్పుల పాలవుతున్నామని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే వరికి మద్దతు ధర ప్రకటించినట్లుగా వేరుశనగకు కూడా మద్దతు ధర ప్రకటించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

- కొంపముంచుతున్న తేమ
- పెరిగిన పెట్టుబడి ఖర్చులు
- పడిపోయిన ధరలు
- వేరుశనగ కొనుగోళ్లలో తగ్గుతున్న ధర
- మద్ధతు ధర రూ. 7107కు 4వేలకు కొనుగోలు

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పంట ఏదైనా తేమ శాతం అధికంగా ఉంటే దిగుబడి వచ్చినా రైతుకు గిట్టుబాటు కాదు. ఆరు మాసాలు కష్టపడి పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తే... దళారీ వ్యాపారులే కాదు ప్రభుత్వ కొనుగోలు సంస్థలు సైతం తేమ పేరుతో కొనుగోలు నిరాకరిస్తున్నారు. దీంతో ధాన్యం అమ్ముకోలేక రైతులు దళారులు చుట్టూ తిరుగుతూ కొనుగోలు చేయాలని వేడుకుంటున్నారు. వరి, ,పత్తి అమ్ముకోలేక రైతులు పడిన కష్టాలు వర్ణానాతీతం.ఇప్పుడు వేరుశనగ వంతు వచ్చింది.తేమ ఉందని చెప్పి మార్కెట్‌కు వచ్చిన వేరుశనగను ఆర బెట్టాలని నాణ్యత లేకుండా తెచ్చారని రైతులను నానా గోస తీయిస్తున్నారు. నిబంధనల పేరుతో వేరుశనగ రైతులను ఇబ్బంది పెట్టరాదని రైతు సంఘాలు కోరారు.



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వేరుశనగ సాగు ఈసారి పెరిగింది. వనపర్తి జిల్లాలో మొత్తం 25 వేలు, మహబూబ్‌నగర్ జిల్లాలో 50 వేలు, నాగర్‌కర్నూల్‌లో65 వేలు,గద్వాల జిల్లాలో 43 వేలు, ఎకరాలు సాగు అయ్యింది.అధిక వర్షాల కారణంగా ఈసార నేలలో తేమ అధికంగా ఉండటం చేత దిగుబడి రాలేదు.మారిన వాతావరణం దృష్టిలో పెట్టుకొని ధర పెంచడంతో పాటు శరతులు లేకుండా ధర కొనుగోలు చేయాలని పలు పార్టీలు కోరుతున్నాయి. తెలకపల్లి మండలం పెద్దూరు గ్రామానికి చెందిన లింగం అనే రైతు పత్తి తీసుకొని మిల్లులకు వెలితే దూళి ఉందని తేమ శాతం అధికంగా ఉందన్న సాకు చూపి కొనుగోలు చేయలేదు.ఆరు మిల్లులకు వెళ్లినా కొనుగోలు చేయలేదు.దాస్‌పల్లి గ్రామానికి చెందిన రైతు బిచ్చిరెడ్డి పత్తి సైతం మిల్లుల్లో కొనుగోలు చేయలేదు. 10 మిల్లులు తిరిగి ప్రయివేటులో అమ్ముకోవాల్సి వచ్చింది. ఇక వరిధాన్యం సైతం తేమ కారణంతో కొనుగోలు చేయలేదు. ఇప్పుడు వేరుశనగ పరిస్థితి మరీ దారుణంగా మారింది.తేమ ఉందని ఎర్ర భూముల్లో సాగు చేశారన్న పేరుతో ధర తగ్గిస్తున్నారు.వేరుశనగ ధర క్వింటాళుకు రూ. 7వేలు ఉండాలి.మార్కెట్‌లో 4 వేలకు మించి ఖరీదు చేయడం లేదు.నాగర్‌కర్నూల్,వనపర్తి,జడ్చర్ల, గద్వాల, నారాయణపేట ప్రధాన మార్కెట్లో ఇదే పరిస్థితి నెలకొన్నది. అధికారులకు చెప్పినా స్పందించడం లేదు. ఎకరాకు 18 క్వింటాళ్ల దిగుబడి రావాలి.అయితే ఈసారి తూపాన్‌లు వచ్చిన కారణంగా తెగుళ్ల సోకి దిగుబడి పూర్తిగా తగ్గింది. ఐదు క్వింటాళ్ల నుండి 10 క్వింటాళ్లకు దిగుబడి మించి రాలేదు. అయితే క్వింటాళుకు నాలుగు వేలయితే ఐదు క్వింటాళ్ల దిగుబడి వస్తే.. రూ. 20 వేలు మాత్రమే ఆదాయం వస్తోంది. ఎకరాకు రూ. 30 వేల పెట్టుబడి అయితే 10 రూపాయలు అదనంగా రైతన్నకు భారం పడుతుంది. అచ్చంపేట, పల్లీ రైతులు పరేషాన్‌లో ఉన్నారు. తెగుళ్ల అధికమవడంతో ఈ ఏడాది దిగుబడి కూడా తగ్గింది. ధరలు కూడా పడిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. జిల్లాలో ఈ ఏడాది యాసంగిలో 62,134 మంది రైతులు 1,20,280 ఎకరాలలో వేరుశనగ సాగు చేశారు. ఇప్పుడిప్పడే పల్లి మార్కెట్ వస్తోంది. గతేడాది క్వింటాల్ ధర దాదాపు రూ.9 వేలపైనే ఉన్నది. అయినా మార్కెట్లో వ్యాపారులు, సిబ్బంది ఏకమై రైతులను నిండా ముంచుతున్నారని అప్పటి మార్కెట్ చైర్మన్‌పై వేరుశనగ రైతులు చేసిన విషయం విధితమే. అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌లో ఈ నెల 17 నుంచి 22 వరకు 1,461 మంది రైతులు, 16,510 క్వింటాళ్ల వేరుశనగను విక్రయించారు. బుధవారం వ్యవసాయ మార్కెట్‌లో గరిష్ఠ ధర క్వింటాలుకు రూ.7,107 పలికింది. కనిష్ఠ ధర రూ.4,510 పలికింది. మోడల్ ధర రూ.6,069, వ్యాపారులు నిర్ణయించారు. అరుకాలం కష్టపడి పడించిన రైతులకు మద్దతు ధర రాకపోవడంతో చాలా మంది రైతులు నిరాశకు లోనవుతున్నారు.



తేమశాతం పేరుతో భారీ మోసం

రైతులు పడించిన వేరుశనగ పంటను వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారులు తేమశాతం పేరుతో భారీ మోసానికి పాల్పడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది దిగుబడి అంతంత మాత్రంగా ఉన్నా.. ధరలు కూడా భారీగా తగ్గించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తేమశాతం 70 నుంచి 71 మాత్రమే వస్తుందని వ్యాపారులు అంటుంటే కొంతమంది రైతులు 70 శాతానికి పైగా వస్తున్నా వ్యాపారులు మాత్రం తక్కువ ధర వేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

శరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



ఈఏడాది వేరుశగన సాగు పెరిగింది. అధికవర్షాల కారణంగా పత్తిలో బాగా నష్టపోయిన రైతులు వేరుశనగ వైపు దృష్టి సారించారు. అయితే తూపాన్ వల్ల వచ్చిన వర్షాలతో అధిక తెగుళ్ల రైతును నష్టం చేశాయి. అందుకే గిట్టుబాటు ధర పెంచడంతో శరతులు లేకుండా వేరుశనగ కొనుగోలు చేసి రైతులను ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, వనపర్తి

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి



నేను నాలుగు ఎకరాల వేరుశనగ వేశాను. ఒక ఎకరానికి 40 వేలు పెట్టుబడి పెట్టాను. మొత్తం ఒక 1,60 వేలు పెట్టాను.ఈసారి తుఫాన్ ప్రభావం వల్ల పంట దిగుబడి లేదు ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుచున్నాను.

రైతు, చాకలి కృష్ణయ్య గ్రామం, గాదిర్యాల్

మాదిగలు ఎబిసీడీ రిజర్వేషన్ వర్గీకరణకు కంకణం కట్టుకుందాం

నవతెలంగాణ-నవాబ్ పేట

నవాబుపేట మండల కేంద్రంలోని గురుకుంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం యంఆర్పీఎస్ మండల జిల్లా నాయకులు శాంతయ్య శంకర్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 29న జడ్చర్లలో జరుగు సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ లక్ష డప్పులు 1000 గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కొరకై నవాబుపేట మండల కేంద్రంలోని అన్ని గ్రామాల మాదిగ జాతి ఉనికిని చాటుకోవడానికి మరో పోరాటానికి సిద్ధపడడానికి ఎస్సీలకు ఏబిసిడి వర్గీకరణ జరిగితేనే సామాజిక న్యాయం జరుగుతుందని ఆత్మగౌరవం హక్కుల పోరాటం కోసం 30 సంవత్సరాల నుండి మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎన్నో పోరాటాలు ఎన్నో ఉద్యమాలు ఎన్నో ఆటుపోట్లు ఎన్నో అవరోధాలు ఎన్నో కష్టాలు బాధలు వచ్చిన ఉద్యమాన్ని నిలబెట్టుకుంటూ వచ్చాడు ఎస్సీ వర్గీకరణ జరగాలని సబ్బండ వర్గాలు రాజకీయ పార్టీలు జర్నలిజం సమాజమే వర్గీకరణ జరగాలని కోరుకుంటున్నారని అన్నారు.కొంతమంది స్వార్థపరులు ఎస్సీ వర్గీకరణను జరగకుండా అడ్డు తగులుతూ మాదిగ మాదిగ ఉపకులాలకు చెందవలసిన రిజర్వేషన్లను వర్గీకరణ జరగాలని మాదిగ జాతి బిడ్డలంత మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేయుటకు అన్ని గ్రామాల మాదిగలు కదం తొక్కారు కానీ ఇప్పటికైనా సమాజం మాదిగల వైపు చూస్తుంది కాబట్టి మాదిగ మాది ఉపకులాలు గ్రహించి మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిస్తున్నామని అన్నారు .ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి టైగర్ జంగయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మా దాస్ శాంతయ్య మాదిగ కోస్గి శంకర్ మాదిగ సభా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కర్రోల శ్రీను మాదిగ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు లోకి రేవు సత్యం మాదిగ మాజీ సర్పంచ్ ఆశన్న మాదిగ మాజీ సర్పంచ్ ఎన్మనగండ్ల హనుమంతు మాదిగ మాజీ సర్పంచ్ కాకరజాల పురుషోత్తం మాదిగ మాజీ సర్పంచ్ సిద్ధోటం జంగయ్య మాదిగ తాజా మాజీ ఎంపీటీసీలు గురుకుంట శ్రీనివాస్ తాజా మాజీ ఎంపీటీసీ అమ్మాపూర్ నరసింహ మాదిగ సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు లోకిరేవు యాదయ్య మాదిగ సీనియర్ నాయకులు గురుకుంట ఆనంద్ మాదిగ గాయపంతులపల్లి కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు రుద్రారం పి రాములు కొల్లూరు డప్పు బాలకిష్టయ్య మాదాపురం వెంకటయ్య అమ్మాపూర్ యాదయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రామాంజనేయులు మాదిగ కొల్లూరు శ్రీను మాదిగ కుచూర్ శేఖర్ మాదిగ హనుమసోనిపల్లి కేశవులు మాదిగ అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

ప్రజావాణి సమస్యలను పరిష్కరిస్తాం

నవతెలంగాణ నవాబ్‌పేట...

ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తామని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఎంపీడీవో అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్ర మంలో వచ్చిన ఫిర్యాదులు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధించిన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాసులు ఎంపీఓ బద్రు నాయక్ సూపరింటెండెంట్ గోవింద రెడ్డి డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి హెల్త్ అసిస్టెంట్ శరభలింగం. ఏపీఎం జీవరత్నం ఏపీఓ జ్యోతి ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజరాజేశ్వరీ వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ పోలీసు, ఎక్సైజ్, మైనింగ్ అధికారులు సంబంధించిన అసిస్టెంట్ ఇంజనీర్ లు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు ఘన సన్మానం

నవతెలంగాణ- నవాబ్ పేట

నవాబ్‌పేట్ మండల కాంగ్రెస్ నాయకులు, చౌడపూర్ మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఎంపీడీవో జయరాం నాయక్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ఎంపీడీవోగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న సందర్భంగా సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు మండలాల పరిధిలోని గ్రామాలల్లో మండల ఎంపీడీవోగా అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వం పురస్కారం ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. ఎంపీడీవో తన విధుల పట్ల వెనకడుగు వేయకుండా అహర్నిశలు ప్రజా సేవే తమ ధ్యేయంగా ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు.

ప్రతిరోజు ఏదో ఒక గ్రామానికి వెళ్లి గ్రామ అధికారులకు విధులను సక్రమంగా నిర్వహించాలని కఠిన నిబంధనలు పాటించాలని ఆదేశాలు జారీచేస్తూ, అదనపు సమయం నిర్వహిస్తూ తనకంటూ ప్రత్యేకత గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భద్రు నాయక్ మండల అధ్యక్షులు రామచంద్రయ్య చౌడపూర్ మండల అధ్యక్షులు ఎల్పాటి అశోక్ కుమార్ హజహర్ అలీ శ్రీహరి కోట్ల రాజేష్ కొల్లి నర్సింహులు యువత అధ్యక్షుడు నీలకంఠం సత్యం శివకుమార్ బంక అంజనేయులు బంక వెంకటయ్య శ్రీనివాస్ యాదవ్ శేఖర్ రామకృష్ణ రెడ్డి వెంకటయ్య నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

బాధిత కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని ఐద్వా ప్రజా సంఘాల నాయకులు అన్నారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ (ఎస్సీ) హాస్టల్లో ఏదుట్ల గ్రామానికి చెందిన 8వ తరగతి చదువుతున్న భరత్ అనే విద్యార్థి ఉదయం పూట స్టడీ అవర్స్ లో చదువుకుంటున్న సమయంలో అకస్మాత్తుగా వెనకాల పడి మరణించడం జరిగింది తోటి విద్యార్థులు వాచ్‌మెన్ ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకుపోయేలోపే ఆ విద్యార్థి మరణించారు. డెడ్ బాడీని వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ పక్కనగల హాస్పిటల్లో నుంచి బయటకు తీసుకువచ్చారు. ఐద్వా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతూ సంబంధిత అధికారులు విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు భగత్ ఆది మహేష్ కవిత రేణుక పరమేశ్వర చారి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం హాస్టల్ వార్డెన్ ప్రతిరోజు ఉదయం నుంచి రాత్రి విద్యార్థులు పడుకునే వరకు హాస్టల్లోనే ఉండి వారిని పర్యవేక్షించుకుంటూ ఉండాలని ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ప్రజా ప్రతినిధులు రాత్రిపూట బస చేయాలని అన్నారు కానీ హాస్టల్ వార్డెన్స్ దురదృష్టవశాత్తు నెలవారి జీతం తీసుకుంటూ ఎలాంటి పర్యవేక్షణ లేకుండా వారి సొంత



అనుమతితో సొంత మనుషులను కాపలా పెట్టి సక్రమమైన పద్ధతిలో విధులు నిర్వహించకుండా విద్యార్థుల బాగోగులు పట్టించుకోకుండా ఇలాంటి సంఘటనలకు కారణమవుతున్నారని అన్నారు వనపర్తి జిల్లాలో సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్స్ లో ఈ మధ్యకాలంలో ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని నివారణకై జిల్లా కలెక్టర్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా సంక్షేమ గురుకుల హాస్టలును గాలి వదిలేస్తున్నారన్నారు.కార్యక్రమంలో వనపర్తి ఐద్వా నాయకులు కుమార్ మీదిండ్ల చక్రి కురుమయ్య రాజు మరణించిన విద్యార్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

పిల్లల ప్రాణాలతో చెలగాటం..?

- గురుకుంట అంగన్వాడీ టీచర్లు.
- ఆ గ్రామ యువకులు ఆరోపణ

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని గురుకుంట అంగన్వాడీ టీచర్లు చిన్నారులు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆ గ్రామ యువకులు అన్నారు. తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం వారు ఆకస్మిక తనిఖీలు చేసి అక్కడ ఉన్న వంటి సరుకులను పరిశీలించి చూస్తే ఎక్స్‌పైర్ డేట్ ఐపోయిన కారం పొడి,చింతపండు వేసి వంటలు చేసి పిల్లలకు పెడుతున్నారు. అది చూసి చలించి పోయారు కొందరు. తమ పిల్లలకు ఇలా నాణ్యత లేని సరుకులతో భోజనాలు పెడుతున్నారని కొందరు ఆరోపించారు. అక్కడ అంగన్వాడీ సెంటర్ టీచర్లు సరళ,బందమ్మ లపై విరుచుకుపడ్డారు.చిన్న పిల్లలకి ఏమైనా ఐతే ఎవరిది బాధ్యత అని హెచ్చరించారు.ఈ విషయంపై ఐసీడీఎస్ సూపర్ వైజర్ రత్నమాల ను వివరణ కోరగా అక్కడ వెళ్లి పరిశీలించి చూసి సంబంధించిన అంగన్వాడీ టీచర్ల పని విధానాన్ని, రికార్డులను చూసి ఏమైనా అవకతవకలు జరిగినట్లు తెలుస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.గత మూడు రోజుల క్రితం ఓ చిన్నారి తలకు బలమైన గాయమైంది అని ఆ తల్లి తండ్రి కూడా సూపర్ వైజర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే అంగన్వాడీ టీచర్ల నిర్లక్ష్యంగా జరిగింది అని అంటున్నారు.గత మూడు నెలల క్రితం కూడా కుళ్ళిన గుడ్లు చిన్నారులకు ఇచ్చారని అప్పుడు కూడా వారిపై



ఎలాంటి చర్యలు తీసుకోలేదు అని ఆ చిన్నారుల తల్లిదండ్రులు అంటున్నారు.అంగన్వాడీ టీచర్లు సరిగ్గా విధులకు హాజరు కావడం లేదు అని స్థానికులు చెబుతున్నారు.సంబందించిన అధికారులు వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరించిన ఎస్పీ

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఈ నెల ఒకటి నుంచి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రత మాత్సోత్సవాల సందర్భంగా జేఎస్ రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లను ఎస్పీ రావుల గిరిధర్ పోలీసు కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అని , సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ విధిగా ధరించాలని, మద్యం సేవించి అధిక వేగంతో వాహనాలు నడపరాదని, వాహనదారులు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులు, జాతీయ రహదారిలో హోటల్లు వివిధ దుకాణ సముదాయాలలో ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో ఈ పోస్టర్ల ద్వారా విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, వనపర్తి ట్రాఫిక్ ఎస్ఐ సురేందర్, నిర్వాహకులు సతీష్ రాజు, మహిమ రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అవినీతిపై..

దర్యాప్తు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు

నవతెలంగాణ- వనపర్తి

ఐదు సంవత్సరాలలో జరిగిన అవినీతి ప్రస్తుతం జరుగుతున్న అక్రమాలపై అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సభ్యులు కొత్త గొల్ల శంకర్, గౌని కాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, సూగురు రాజ్ కుమార్, శరత్ చంద్ర, వెంకటేష్ తదితరుల్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు . ఇందులో ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అర్హులైన అభ్యర్థులకు ఇవ్వాలని అనర్హులు ఉంటే తొలగించాలని, పేదలకి ఖచ్చితంగా ఇవ్వాలని, కౌన్సిల్ ముగిస్తున్న సమయంలో 25 వ తేదీ రాత్రి వరకు సి. ఆర్ లపై సంతకాలు జరిగాయని వాటిలో ఏమైనా అక్రమాలు ఉంటే వెంటనే దర్యాప్తు చేయాలని, ప్రజలు ఇచ్చిన కొన్ని వార్డుల్లోని సమస్యలపై వివరంగా కలెక్టర్‌కు విన్నవించినట్లు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ తెలిపారు.

మున్సిపాలిటీల ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి రూరల్

మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్. జిల్లాలోని ఐదు పురపాలికలకు ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సోమవారంనాడు బాధ్యతలు స్వీకరించారు. జనవరి 26 ఆదివారంతో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల చైర్మన్లు కౌన్సిలర్ల పదవీకాలం పూర్తి కావడంతో సోమవారం నుండి మున్సిపాలిటీలలో కూడా ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం అయింది. ఈ క్రమంలోనే వనపర్తి జిల్లాలోని వనపర్తి, పెబ్బేరు ,కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత ,మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారిగా వనపర్తి పురపాలక కార్యాలయంలో అదనపు కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు.

సీఐకి ఘన సన్మానం

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసా పత్రంతో, సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆత్మకూరు పట్టణంలో అభినందించారు. సర్కిల్ కార్యాలయంలో వివిధ ప్రజా ప్రతినిధులు గ్రామాల నాయకులు, వీర రాఘవపురం రైతులు, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ శివకుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరిన్ని పురస్కా రాలు అందుకోవాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పరమేష్,ఎన్ శ్రీనివాసులు,రహమతుల్లా, తులసిరాజు పాల్గొన్నారు.

హామీల అమలకు ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి పాటుపడిందని, ఇచ్చిన హామీలలో భాగంగా జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం నుంచి రైతుల ఖాతాలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించిన డబ్బులను జమ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ప్రకారమే సోమవారం నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేస్తున్నారని వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతన్నల ఖాతాల్లో డబ్బులు జమ అయినట్లు మెసేజ్లు వస్తుండటంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ నాయకులు రాజ్యాన్ని అప్పుల కుప్పగా మార్చారని వారు చేసిన అప్పులకు నెలల వడ్డీ చెల్లిస్తూనే మరోపక్క రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడి ఉందని ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.

బండారు మహోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో నాలుగో వార్డ్‌లో సోమవారం నిర్వహించిన బీరప్ప బండారు మహోత్సవానికి ఎమ్మెల్యే హాజరైఈ సందర్భంగా ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీరప్ప బండారు నిర్వాకులు, కాంగ్రెస్‌నాయకులు, పరమేష్, నల్లగొండ శ్రీని వాసులు, రహమతుల్లా, తులసి రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ - పెబ్బేరు

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం మధ్యాహ్నం రంగాపూర్ సమీపంలోని కృష్ణా నది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను లోడ్ చేస్తున్నక సిబ్బందితో వెళ్లి పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. రంగాపూర్‌కు చెందిన ముచ్చర్ల బీసన్న, బోయ దామోదర్, బోయ మల్లేష్, యనుముల శివ, యాదగిరి, దారా పోగు రమేష్, నరేందర్ రెడ్డి, ప్రకాష్, దేవర్ల గణేష్, డ్రైవర్ నవీన్ తదితరులకు సంబంధించిన ఏడు ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతి పత్రాలు పొందిన తర్వాతే ఇసుక రీచ్ ల వద్ద లోడ్ చేసుకోవాలని అలా చేయని వాటిపై కేసు నమోదు చేస్తామని ఇసుక నిర్వాహకులకు హెచ్చరించారు.

మహిళా అదృశ్యం.. కేసు నమోదు

నవ తెలంగాణ - వీపనగండ్ల

మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన కుందేళ్ళ రమేష్ భార్య ఆకుల మౌని సువర్ణ ఈ నెల 24వ తేదీన పెంట్లవెల్లి మండలంలో హాస్పిటల్ కి వెళ్లి తిరిగి రాలేదని, దీంతో భర్త రమేష్ చిన్న ఫిర్యాదు మేరకు.. మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాణి రాణి పేర్కొన్నారు.

పీపీఎల్ -15 ఎడిషన్ విజేత మన్యం రైడర్స్

నవతెలంగాణ - పెబ్బేరు

చౌడేశ్వరి దేవి జాతర సందర్భంగా పెబ్బేరు పురపాలక కేంద్రంలో పీపీఎల్ -15 ఎడిషన్ ఫైనల్ పోటీలు సోమవారం ఉత్కంఠ భరితంగా సాగాయి. హనుమాన్, ఆజాద్ యూత్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఫైనల్లో రిషి రైడర్స్ పై మన్యం రైడర్స్ టీం ఘన విజయం సాధించారు. మొదట బ్యాటింగ్ చేసిన మన్యం రైడర్స్ 10 ఓవర్లు పూర్తి చేసుకుని 6 వికెట్లు కోల్పోయి 102 పరుగులు చేశారు. తదనంతరం 103 పరుల విజయ లక్ష్యంతో తో వారిలోకి దిగిన రిషి రైడర్ టీం ఐదు వికెట్లు కోల్పోయి 85 పరుగులు మాత్రమే చేశారు. పీపీఎల్ -15 ఎడిషన్‌కు మొదటి నగదు బహుమతి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి రూ. 50వేలు అందజేశారు. రెండో నగదు బహుమతి శ్రీరంగాపురం సింగల్ విండో అధ్యక్షులు జగన్నాథం నాయుడు రూ.30000వేలు, మూడవ నగదు బహుమతి పెబ్బేరుకు చెందిన బుసిరెడ్డి శివప్రసాద్ రెడ్డి రూ.20000లను అందించారు. వివిధ రకాల ఫీల్డు క్రికెట్ పోటీల నిర్వహణ కోసం దాతలు సహకరించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, మాజీ మార్కెట్ చైర్పర్సన్ శ్యామల మన్యం, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,వివిధ పార్టీలనాయకులు క్రికెట్ జట్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

మానసిక సమస్యలపై అవగాహన

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం టీచర్స్, విద్యార్థులకు టెలి మానస్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి. ఏ శ్రీనివాసులు మానసిక వైద్యురాలు బి పుష్పలత మాట్లాడుతూ మానసిక సమస్యలు అయినటువంటి భయం ఆందోళన, కోపం, డిప్రెషన్, లా పరిష్కారం కోసం అవగాహన కల్పించారు. విద్యార్థులందరికీ స్క్రీనింగ్ , కౌన్సిలింగ్ ఇచ్చారు. టీచర్లకు ఇంటర్ పర్సనల్ స్కిల్స్‌ను ఏ విధంగా పెంపొందించుకోవాలి అనే దానిపై తెలియజేశారు, టెలి మానస్ ద్వారా మానసిక సమస్యలను ఎలా పరిష్కారం చేసుకోగలమో అనే విషయంపై వివరించారు.

ఎప్పటికప్పుడు ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్

నవతెలంగాణ -వనపర్తి



ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు తో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదు దారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 67 ఫిర్యాదులు అందాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాల కోసం.. నిరంతర పోరాటాలు

- రాష్ట్ర మహాసభల్లో జిల్లా కార్యదర్శి నివేదిక

నవ తెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా పరిధిలోని ఇండ్ల స్థలాల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్నామని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి రాష్ట్ర మహాసభల నివేదికలపై చర్చ సందర్భంగా ప్రస్తావించారు. సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నాల్గువ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో కొనసాగుతున్న విషయం పాఠకులకు తెలిసిందే. మహాసభలో 27వ తేదీ సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ నివేదికపై చర్చించి జిల్లా ఉద్యమం జరిగిన ఉద్యమాలను రిపోర్ట్ చేసి భవిష్యత్తు లో నిర్మించే ఉద్యమంపై పార్టీ కార్యదర్శి నివేదికపై చర్చించి వనపర్తి జిల్లా లో చేస్తున్న ఉద్యమాలను రాష్ట్ర మహాసభకు సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు , సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి బాల్ రెడ్డి నివేదికపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తున్నామన్నారు. అమరచింతలో రెండు సంవత్సరాలుగా 500 గుడిసెలు వేసి నివాసముంటున్నారని తెలిపారు. వారికి ఇళ్ల స్థలాల పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేదాకా ఉద్యమిస్తామని తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలో గతంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాడి సాధించిన 685 ఇండ్ల స్థలాల పట్టాదారులకు స్థలాలు చూపించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అంతవరకు దశలవారీగా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామంలో 92 ఇంటి స్థలం పట్టాలిచ్చి స్థలాలు చూపలేదని, స్థలాలు చూపి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఖిల్లాఘనపూర్ మండలం కర్నేతాండతో పాటు 8 తండాలలో 2 గిరిజన కుటుంబాలు 150 సంవత్సరాలుగా 510 ఎకరాల ను సాగు చేసి జీవిస్తున్నారన్నారు. ఆ భూమి రాజబహదూర్ పేరుతో పట్టా ఉందని సీలింగు చట్ట ప్రకారము రాజ బహదూర్ కు ఉన్న పట్టాను రద్దుచేసి గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజ బహదూర్ ఎక్కడున్నాడో అతను ఎవరో కూడా ఆ ప్రాంతానికి తెలియదని, పేరు మాత్రమే ఉంది అని అన్నారు ఇటీవల కాలంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో 200 మంది గిరిజనులు 200 మంది గిరిజనులు 23 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ఆర్డీఓ కార్యాలయం ముట్టడి చేయడం జరిగింది . సాగు చేస్తున్న గిరిజనులకు పట్టాలు ఇచ్చేదాకా ఉద్యమిస్తామని తెలిపారు. తెల్ల రాళ్లపల్లి తండాలో 70 ఎకరాల భూమిని గిరిజనులు సాగు చేస్తున్నారని వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . రేమద్దుల పాఠశాల పునర్ నిర్మాణం చేయాలని నిధులు మంజూరు చేసి



పాఠశాల నిర్మించాలని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు, యువకులు, రేమదుల నుంచి వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర చేశారని, కలెక్టర్ నిధులు మంజూరు చేశారని, వెంటనే నిర్మాణం ప్రారంభించాలని కోరారు. వనపర్తి జిల్లాలో ప్రజా సమస్యలను రాబోయే కాలంలో నిర్దిష్టంగా గుర్తించి వారి సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సమరశీల ఉద్యమాలు నిర్మిస్తామని మహా సభకు తెలిపారు. కార్మికులు, రైతులు, వ్యవసాయకార్మి కులు,పేదల సమస్యల పరిష్కారం కోసం కార్మిక వర్గ పార్టీగా పోరాట పార్టీగా బలోపేతమైన ఉద్యమాలు నిర్మించి పార్టీని జిల్లావ్యాప్తంగా విస్తరిస్తామని, పార్టీని బలపరుస్తామని, బలమైన ప్రజా ఉద్యమాలకు నాయకుడిగా సీపీఐ(ఎం) పార్టీని నిర్మిస్తామని తెలిపారు .ఈ మహాసభలో సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా ప్రతినిధులు ఎండి .జబ్బార్, మేకల ఆంజనేయులు, ఎండీ మహిముద్, జీ .ఎస్.గోపి, ఎం. రాజు, ఏ లక్ష్మి ,సాయి లీల పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : మాజీ మంత్రి

నవతెలంగాణ - పెబ్బేరు

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, టోర్నమెంట్‌లు క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఉపయోగపడతాయి ప్రతి క్రీడాకారుడు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా పురపాలక కేంద్రంలో పీపీఎల్ 15 క్రికెట్ ఫైనల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మామాట్లాడుతూ ఫైనల్ కి చేరిన మన్యం రైడర్స్ కి రిషి రైడర్స్‌కి శుభాకాంక్షలు తెలియజేసారు ప్రస్తుతం యాంత్రీకరణ వైపు మనుషులు పరుగెడుతున్న సమయంలో క్రీడలు ప్రతిమనిషికి శారీరక, మానసిక ఉల్లాసాలను ఇస్తాయని నిరంజన్ రెడ్డి అన్నారు. పోటీలను ప్రారంభించి కొద్దిసేపు బ్యాటింగ్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. యువకులు తమకు ఇష్టమైన క్రికెట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గ్రామస్థాయి నుంచి మండల,తాలూకా, జిల్లా,రాష్ట్ర స్థాయి వరకు ఎదగాలని కోరారు. క్రీడా కారుల అభివృద్ధి కోసం నావంతు సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని గెలుపు కోసం ప్రయత్నం చేయాలని సూచించారు. అలాగే మోడల్ స్కూల్ విద్యార్థులు అండర్ -15లో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల,టౌన్ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ రెడ్డి,మాజీ మునిసిపల్ చైర్మన్ కరుణశ్రీసాయి వైస్-చై ర్మన్ కర్రె స్వామి మాజీ మార్కెట్ చైర్మెన్ శ్యామల మన్యం, సీనియర్ నాయకులు విశ్వరూపం ,జగన్నాథం నాయుడు , పెద్దింటి వెంకటేష్ , మేకల ఎల్లయ్య, వడ్డే ఈశ్వర్ సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్,బాలస్వామి,మధు,మొగులయ్య, వేణు, మూర్తి, గోకారి పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్ ప్రాక్టికల్స్‌ను నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ- వనపర్తి

ఫిబ్రవరి, 3 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. ఇంటర్మీడియట్ ప్రాక్టిల్ పరీక్షలు, పర్యావరణ విద్య, నైతిక మానవ విలువల పరీక్షల నిర్వహణ పై అధికారులతో సోమవారంం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో జనరల్, ఒకేషనల్ కలిపి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 3404 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 3187 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. జిల్లాలో పరీక్షలు సజావుగా నిర్వహిం చేందుకు 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి 22వ తేది వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు , మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారని, జనవరి 29వ తేదీన నైతిక విలువలు, మానవ విలువలు బ్యాక్ లాగ్ విద్యార్థులకు పరీక్ష నిర్వహించడంజరుగుతుందని, జనవరి 30వ తేదీన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పర్యావరణ విద్య పై పరీక్ష ఉంటుందన్నారు.పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.విద్యార్థులు పరీక్షలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ బస్సులు పరీక్షల సమయానికి నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ. వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న రైతులకు అపరాధ వడ్డీ మాఫీ

- డీసీసీబీ ఉమ్మడి జిల్లా చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి

నవతెలంగాణ- పానగల్

సహకార బ్యాంకుల్లో దీర్ఘ కాలికరుణాలు తీసుకున్న రైతులకు అపరాధ వడ్డీ మాఫీ గుర్తించడం జరుగుతుందని డీసీసీబీ ఉమ్మడి జిల్లా చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. పానగల్ మండల కేంద్రంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ బాలయ్య అధ్యక్షతన సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్ల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి డీసీసీబీ చైర్మన్ హాజరై మాట్లాడుతూ సహకార బ్యాంకుల్లో మార్చి 312018 లో రైతులు తీసుకున్న రుణాలు ఫిబ్రవరి 15 లోపు రుణాలు చెల్లిస్తే అపరాధ వడ్డీ మాఫీ అవుతుందని రైతులు సద్విని యోగించుకోవాలని సూచించారు. రైతులకు సీజన్లో అన్ని రకాల పంట రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కేతపల్లి లో సింగిల్ విండో సొసైటీ కి స్థలం కొనుగోలు పరిశీలన చేయడం జరిగిందన్నారు. మాందాపూర్ లో పెట్రోల్ బంకు పెట్టడానికి పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో భాస్కర్ గౌడ్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

తాజామాజీ కౌన్సిలర్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు పట్టణ పురపాలక వర్గం తాజామాజీ మూడవవార్డ్ సభ్యులు కాటమోని పార్వతి మహేందర్ గౌడ్ ను పెబ్బేరు మండలగౌడ సంఘం అధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. రామన్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ సామాజికవర్గం రాజకీయ రంగంలో రాణించాలని, గత నాలుగు వందల సంవత్సరాల పూర్వమే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ రజా కార్లలను, యలమదోరలను ఎదురించి తెలంగాణ ప్రాంతను పరిపాలించడం జరిగిందన్నారు. గోల్కొండ కోటను పాలించిన చరిత్ర గౌడ సామాజికవర్గనిది అన్ని అన్నారు. ఈ కార్యక్రమం పెబ్బేరు మండల గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరుగగా బస్వారాజు గౌడ్, రంగస్వామి గౌడ్, జి. నర్సింహా గౌడ్, జనార్ధన్ గౌడ్ విష్ణు గౌడ్, రాజు గౌడ్, వెంకయ్య గౌడ్, కర్ణాకర్ గౌడ్, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల పాఠశాల బాలికల, నందు పీజీటీ తెలుగు పోస్టుకు ఔట్సోర్సింగ్ పద్ధతిన అర్హులైన అభ్య ర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించడం జరిగిందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎండీ అఫ్జలుద్దిన్ తెలిపారు. ఎం ఎం, తెలుగు, బీఈడీ పూర్తి చేసిన మహిళలు అర్హులని, అర్హత, ఆసక్తి కలవారు తమ దరఖాస్తులను ఈ నెల 30 సాయంత్రం 5 వరకు తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల పాఠశాల, ఓల్డ్ సైన్స్ బిల్డింగ్ నందు దరఖాస్తు చేసుకోవాలని , పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 8106391605కు సంప్రదించాలని కోరారు.

పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ - మదనాపురం

మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డు రావడం హర్షణీయమని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎనుముల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారంస్థానిక విలేకరులతో ఆయన మాట్లా డుతూ...ప్రజా వ్యవహారాల విభాగంలో మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందని అభిప్రాయపడ్డారు. ప్రజలను కలుపుకొని వారి సమస్యల పరిష్కారం కోసం ముందడుగు వేసిన మందకృష్ణ మాదిగ వల్లే ప్రభుత్వాలు పథకాలను అభివృద్ధి చేయుటకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ నెల 30వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగే మాదిగల డప్పుల ప్రదర్శనకు ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు వెల్లడించారు. మండలంలోని ఆయా గ్రామాల నుండి మాదిగ సోదరులు,ఉప కులాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రేపటినుంచి ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు

వనపర్తిరూరల్ : ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు జనవరి 29న నైతికత మానవ విలువలు పరీక్ష బ్యాక్ లాగ్ విద్యార్థులకు మాత్రమే ఉంటుందని డీఐఓ ఎర్ర అంజయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 30న పర్యావరణ విద్య, 31న ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టు పై ప్రాక్టికల్స్, ఫిబ్రవరి 1న సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టు పై ప్రాక్టికల్ ఉంటాయని. ద్వితీయ సంవత్సరం సైన్స్, ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించబడతాయని . ప్రతిరోజు 9 నుంచి 12 గంటల వరకు మార్నింగ్ సెషన్ ఉంటుందని , ఈవినింగ్ స్టేషన్ మధ్యాహ్నం రెండు నుంచి ఐదు గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

చేపల వల చుట్టుకొని రెండు ఎద్దులు మృతి

మదనాపురం : కందులను అమ్మి వ్యవసాయం కోసం అని రెండు ఎద్దులను తెచ్చుకుంటే నీళ్ల పాలై చనిపోవడం జరిగిందని పశువుల యజమాని పుల్యానాయక్ ఆవేదన వ్యక్తపరిచారు. మదనాపురం మండలంలోని కర్వేన తండాకు చెందిన లంబాడీ పుల్యానాయక్ ఆరుగాలం కష్టపడి పండించిన కందులను అమ్మి దాదాపు రెండు లక్షల రూపాయలు వెచ్చించి వ్యవసాయం కోసమని ఎద్దులను తెచ్చుకున్నట్లు తెలిపారు.ఆదివారం వంట పొలాలకు నారును మోసి ఎద్దులను కడుగుదామని దగ్గరలోని ఊకచెట్టు వాగులోకి వెళ్లాడు. వాగు నీటితో కడుగుతుండగా ఎద్దులు కొద్దిగా ముందుకు వెళ్లడంతో ఓ గుంతలో చేపల వల వాటి కాళ్లకు చుట్టుకున్నట్లు సూచించారు. వెంటనే ఒడ్డు మీదికి తీసుకురావడానికి ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో గ్రామస్తుల సహకారంతో జేసీబీ సహాయంతో రెండు ఎద్దులను ఒడ్డుకు చేర్చినట్లు వెల్లడించారు. అప్పటికే వల చుట్టుకున్న ఎద్దులు చనిపోవడంతో పుల్యానాయక్ కుటుంబ సభ్యులంతా కన్నీటి పర్యంతమయ్యారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు తమకు అండగా నిలిచి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని తండా ప్రజలు కోరారు.

ప్రజావాణికి ఆరు ఫిర్యాదులు

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఆరు ఫిర్యాదులు అందాయన్ని ఎస్పీ రావుల శ్రీధర్ తెలిపారు. ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు . సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి 5 భూతగా దాలకు సంబంధించిన ఫిర్యాదులు, పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యా దులు ఒకటి అందాయని పేర్కొన్నారు. ప్రజలు మీ సమస్యలను నిర్భయంగా వచ్చి మీ సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలని, అందుకు జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా మీకు సహాయంగా ఉంటుందని అన్నారు.

నీటి ఎద్దడిని తీర్చండి

పెబ్బేరు : పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని 11, 12వ వార్డులలో రోడ్డు పని చేస్తుండగా నీటి పైపులు తెగిపోవడంతో నీటి ఎద్దడి ఏర్పడిందని సత్వరమే వాటికి మరమ్మతులు చేసి తాగునీటి ఎద్దడిని నివారించాలని బీసీ పొలిటికల్ జేసీ రాష్ట్ర కార్యదర్శి వీపీగౌడ్ అన్నారు. ఈ రెండు వార్డులకు సంబంధించిన ప్రజా నీకం నీళ్లు లేక చాలా ఇబ్బంది పడుతు న్నారని, 30న చౌడమ్మ జాతర ఉన్నం దున వార్డుల ప్రజలు వారి బంధువులను తమ ఇళ్లకు పిలుసుకోవడానికి కూడా చాలా ఇబ్బందిగా ఉందని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్‌కమిషనర్ స్పందించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈసమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకుపోతునట్లు తెలిపారు.



ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నవ తెలంగాణ మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ పి. అమరేందర్ తో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ బాదావత్ సంతోష్ దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ప్రజలు తమ తమ దరఖాస్తులతో వివిధ శాఖల్లో పరిష్కారాన్ని కోరుతూ నేటి ప్రజావాణికి మొత్తం 50 ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ- బిజినేపల్లి



మండల కేంద్రంలో గల తెలంగాణ సంక్షేమ గురుకుల పాఠశాల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులను సేకరిస్తున్నట్లు గురుకులాల పాఠశాల ప్రిన్సిపల్ సుమతి ఒక ప్రకటనలో తెలిపారు. బిజినపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పాఠశాలలో ఐదవ తరగతి ప్రదేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 1 లోపు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.5వ తరగతి తో పాటు 6,7,8,9 తరగతిలో మిగిలి ఉన్న సీట్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులు చేసుకోవడానికి కులం, ఆదాయం, ఆధార్, ఫోటో జననం ధ్రువీకరణ పత్రాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్షలు ఫిబ్రవరి 23వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుందని తెలిపారు ఆసక్తి ఉన్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల న్నారు

ప్రాథమిక పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం



నవతెలంగాణ- పెంటవెల్లి

మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రాథమిక పాఠశాల ల కాంప్లెక్స్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ ఇమ్మానియేల్ ఉపాధ్యాయులకు అపార్ ఐడి, మధ్యాహ్న భోజనంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని కాంప్లెక్స్ ఇంచార్జ్ కుమారస్వామి, ఆంజనేయులు నడిపించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీనుకు ఘన సన్మానం



నవతెలంగాణ -బిజినేపల్లి

ప్రతి యేటా ఆనందగిరి లక్ష్మి వేంకటేశ్వర స్వామి జాతర పురస్కరించుకొని నిర్వహించే బిజినేపల్లి పశువుల సంత, తైబజారును గ్రామానికి చెందిన ఇండ్ల శ్రీను రూ.49 లక్షలకు వేలం పాటలో దక్కించుకున్నాడు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం డీఎల్పీవో వరలక్ష్మి, పంచాయతీ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ శ్రీరాములు, ఎంపీవో నరసింహులు, పంచాయ తీ కార్యదర్శి మహేష్ నాయక్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన వ్యాపారులు గుంపాల మోహన్, అంజనేయులు, ఇండ్ల శ్రీను, ఊర్కొండ రఘుబాబు, జియాజీ తదితరులు పోటా పోటీగా వేలం పాటలో పాల్గొన్నారు. ప్రభుత్వ అప్సెట్ ధర రూ.46,87,900 ఉం డగా వేలం పాట రూ.49 లక్షలు పలికింది. దీంతో మూడు రోజుల పాటు నిర్వహించాల్సిన వేలం పాట ఒక రోజులోనే ముగిసింది. అనంతరం వేలం పాటలో పశువుల సంత, తైబజారు దక్కించుకున్న ఇండ్ల శ్రీనును అధికారులు, పంచాయతీ సిబ్బంది శ్రీశైలం, యశ్వంత్ కుమార్, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

బహుజన్ క్లాస్ టీచర్స్ అసోసియేషన్ సంఘం క్యాలెండర్ల్ ఆవిష్కరణ



నవతెలంగాణ- బిజినేపల్లి

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో SGT కాంప్లెక్స్ సమావేశంలో బిజినపల్లి మండల విద్యాధికారి రఘునందన్ శర్మ చేతుల మీదుగా సంఘం క్యాలెండర్ వాల్ క్యాలెండరును ఆవిష్కరించారు. .ఈ కార్యక్రమంలో బిజినపల్లి మండల బీసీటీయూ అధ్యక్షురాలు శ్రీమతి వకుల దేవి, ప్రధాన కార్యదర్శి కృష్ణ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పచ్చిపాల సుబ్బయ్య, సంఘ సభ్యులు, ఎస్జీటీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి పిఆర్ టియు టిఎస్ మండల అధ్యక్షులు రమేష్ పవర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న కంట్రిబ్యూటరీ పెన్షన్స్ కి స్కీమ్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించకుండా దాని స్థానంలో మళ్ళీ కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులకు యూనిఫైడ్ పెన్షన్ స్కీం ను తేది:1.04.2025 నుండి అమలులోకి తీసుకురావాలని అలాగే 25-01-2025 న గెజిట్ నెంబర్ 27 ను జారీ చేసింది. అయితే ఈ పెన్షన్ విధానం ద్వారా కూడా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎటువంటి ప్రయోజనాలు లేనందున దీనిని వ్యతిరేకిస్తూ పిఆర్ టియు టిఎస్ తిమ్మాజిపేట మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ రామకృష్ణయ్య కు మధ్యాహ్న భోజన విరామ సమయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రమేష్ పవార్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇప్పటికే శరాఘాతంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీం ను పునరుద్ధరించాలని ఎన్నో ఏళ్ళుగా ఉద్యమాలు పోరాటాలు చేస్తుంటే ఆ పనిని చేయకుండా పుండు మీద కారం చల్లినట్లు మరో కొత్త పథకాన్ని తీసుకువచ్చి ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలను గందరగోళానికి గురిచేయడం సరికాదని అన్నారు. ఇట్టి విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి కమటం యాదయ్య సంఘ సీనియర్ కార్యకర్తలు ప్రాథమిక సభ్యులు వున్నారు.

మంత్రి జూపల్లికి ఆహ్వాన పత్రికను అందజేత

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్



కొల్లాపూర్ పట్టణంలో కొలువుదీరిన "ఈదమ్మ తల్లి"పునః ప్రతిష్ట ,మహాకుంభాభిషేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలనీ తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కి ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ రైతు సభ్యులు. ఆహ్వానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిప్పరాజుల నరసింహ (సింగిల్ విండో డైరెక్టర్), దాసరి నిరంజన్, బిజ్జ వేణు, శివగారి రమేష్, మేస్త్రి మూగి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి కోసమే టాస్క్

- నైపుణ్యం పెంచుకోవడం కోసమే స్కిల్ సెంటర్లు
- జాబ్ లేవని కాదు నైపుణ్యం లేకపోవడం వల్లే
- అందువచ్చిన అవకాశాలను ఉపయోగించుకోవాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యావేత్తలు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి / కల్వకుర్తి టౌన్

ఆర్థికంగా అభివృద్ధి అయితేనే సమాజంలో గౌరవం పెరుగుతుంది. అందరికీ ఉపయోగపడే శిక్షణ కార్యక్రమం వల్ల మనకు ప్రయోజనం చేకూరుతుందని ఆశిస్తున్నాను. అటవీ ప్రాంతమైన అచ్చంపేట ప్రాంతంలో స్వయం ఉపాధి అవకాశాలు రావాలంటే శిక్షణ తప్పనిసరిగా అవసరం.

శిక్షణ కేంద్రాలలో..

చదువుకు ఉద్యోగానికి మధ్యన గ్యాప్ రాకూడదని ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం స్కిల్ కేంద్రాల్లో శిక్షణ అవసరం. కంపెనీలకు వెళ్లాలంటే శిక్షణ అవసరం. మహీంద్రా టాటా ఇన్ఫోసిస్ 20 భారీ కంపెనీలలో నైపుణ్యం కలిగిన కార్మికులనే ఉద్యోగస్తులుగా తీసుకుంటారు. కనుకుర్తి వంటి రూరల్ ఏరియాలో ఉద్యోగాల కోసం వేలాదిమంది ఎదురుచూస్తున్నారు. ఈ కొరతను



ఉద్యోగాల కల్పన కోసమే స్కిల్ కేంద్రాలు



నేడు ప్రభుత్వ ఉద్యోగం రావడం గగనతరమైంది. ముఖ్యంగా విద్యార్థులలో నైపుణ్యత లోపించిన విషయం వారు గుర్తించడం లేదు. స్కిల్ సెంటర్ ల ద్వారా వారిని శిక్షకులను తయారు చేయడం స్వాగతించాల్సిన విషయం. స్కిల్ కేంద్రాలను ఉపయోగించుకొని యువత ఉపాధి అవకాశాలకు చేరువ కావాలి. కల్వకుర్తిలో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆశిస్తున్నాం.

సదానందం
కళాశాల అధ్యాపకులు కల్వకుర్తి



విద్యార్థులు యువకులు ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలి

డిగ్రీ పీజీ వంటి ఉన్నత చదువులు చదివి వేలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేవని ఇంటి దగ్గర ఉంటున్నారు. ఇది వాస్తవం కాదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిరోజు అనేక ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన నోటిఫికేషన్లు వేస్తున్నారు. యువతలో నైపుణ్యం లేకపోవడం వల్ల యువత ఉద్యోగాలకు దూరమవుతున్నారు. జాబు కోసం ఎదురు చూడటం కంటే నైపుణ్యం కలగడానికి ప్రయత్నిస్తే ఉద్యోగాలు చేరువ అవుతాయి. ఉద్యోగాలు దొరకడం లేదని చెప్పడం కన్నా నైపుణ్యత లేదని చెప్పుకుంటే బాగుంటుంది. రెండువేల ఉపాధ్యాయ పోస్టుల కోసం రెండు లక్షల దరఖాస్తులు వస్తాయి. రెండు లక్షల ఆదాయం ఇచ్చే ఉద్యోగాల కోసం ప్రయత్నం చేయడం లేదు. అవకాశాలు వెతికి అందిపుచ్చుకుంటే అందలం ఎక్కుతారు. లక్ష్యం ఎంచుకొని ప్రయత్నిస్తే యువతీ యువకులు సఫలం అవుతారు. ఫైనాన్స్ ఎలక్ట్రిసిటీ ఐటి రంగాలలో రాణించాలంటే నైపుణ్యత తప్పనిసరి.

రాజు, జాబ్ ఇట్ యువర్ ప్లేస్

అన్ని రంగాలలో నైపుణ్యం సంపాదించాలి.



నైపుణ్యం కలిగిన వ్యక్తిగా రాణించాలంటే అన్ని రంగాలలో నిష్ణాతుడు కావాలి. సాంకేతికంగా నేర్పరులను తయారు చేయడానికి ఇప్పుడు మీ ముందుకు స్కిల్ కేంద్రాలు వస్తున్నాయి. డిజైనింగ్ లోను శిక్షణ పొందితే ఉపాధి పుష్కలం. ఉత్పత్తులు చేసే కంపెనీలకు వెళ్లాలంటే ముందు మనకు శిక్షణ కావాలి. దేశంలో ఎన్నో కంపెనీలు ఉన్నాయి. కంపెనీలలో మనం చేరాలంటే అందుకు తగ్గట్టు మనలో నైపుణ్యం కలిగి ఉండాలి. నైపుణ్యం కలిగిన వారు రాణిస్తారు. గ్రూప్ డిస్కస్ ద్వారా విజ్ఞానాన్ని వెలికి తీయాలి. పరిశ్రమలలో ఈ రంగానికి చెందినవారు అవసరము వారిని ఆయా రంగాలలో సంసిద్ధులను చేయాలి. నేటి విద్యార్థులే రేపటి ఉద్యోగస్తులు అన్న స్థిరమైన ఆలోచనతో ముందుకు కదలాలి.

సిరాజ్ ,డైరెక్టర్ ఆర్‌సిం

నేను ఐక్యత ఫౌండేషన్ ఏర్పాటు చేసి విద్యార్థి దశను మొదలు పెట్టాను. అంచలంచలుగా అనేక సంక్షేమ పథకాల అమలుతోపాటు విద్య వైద్యం ఉపాధిలో సహాయ సహకారాలు అందించాను. ఇప్పుడు కొంత నేర్చుకొని టాస్క్ సిఓఓ గా ఎదిగాను.చదివిన వారితో పాటు నిరక్షరాస్యులకు సైతం ఉపాధి కల్పించాలన్న తపన నాలో పెరిగింది. వారికి ఏ మేరకు ఉపాధి కల్పించినా ..నేను ప్రారంభించిన ఈ ప్రయత్నం ఫలించినట్లే. ఇప్పటివరకు విద్యార్థులకు యువతకు సబ్జెక్టు మాత్రమే ఇచ్చాము కానీ వారికి నైపుణ్యం ఇవ్వడంలో వెనుకబడ్డాం. దాన్ని భర్తీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ టాస్క్ తీసుకొస్తే నేను స్కిల్ కేంద్రాలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అవిరల కృషి చేస్తున్నాను. ఎలాంటి పరిశ్రమలు లేని వెనుకబడిన కల్వకుర్తి ప్రాంతంలో శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలకు చేరువ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. టాస్క్ ద్వారా నిరుద్యోగులకు దగ్గర కావడమే కాక వారికి ఉపాధి అవకాశాలు ఇచ్చే రంగం కావడం సంతోషాన్నిస్తోంది. నైపుణ్యం ముందు ఉపాధి తర్వాత రెండు ఒకదానికి ఒకటి అనుసంధానంగా ఉంటాయి. కల్వకుర్తి లో ఉన్న 50 వేలు మంది యువతి యువకులకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించి వారిలో ఆనందం చూడడమే నా ధ్యేయం.

యువకులకు శిక్షణ ఇవ్వడం సంతోషం

సిఓఓ గా బాధితులు చేపట్టిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో యువకులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం సంతోషించదగ్గ విషయం. విద్య వైద్యంతోపాటు వృత్తి కోర్సులకు ఉపయోగపడేలా శిక్షణ ఉండాలి. నిర్మాణరంగం బీటెక్ వంటి వాటిలో సైతం రాణించడానికి శిక్షణ అవసరం. స్కిల్ కేంద్రాల ద్వారా ఏర్పాటు చేసి శిక్షణా కేంద్రాల్లో వీరికి మంచి నైపుణ్యం వస్తుందని ఆశిస్తున్నాము. సర్వేయర్లు కాంపౌండర్లు తో పటు ప్రైవేటు కంపెనీలలో పనిచేసే వారికి సైతం శిక్షణ అవసరం. శిక్షణ లేకుండా ఏ రంగం బలోపేతం కాదు. వ్యవసాయ రంగానికి ఉపయోగపడే డ్రోన్ టెక్నాలజీని వాడటంలోనూ వీరికి శిక్షణ అవసరం. సరికల్చర్ డైరీ ఫార్మ్ లో సైతం శిక్షణ పొందుతేనే రానిస్తారు. హైదరాబాద్ కు. సమీపాన ఉన్న కల్వకుర్తి లాంటి ప్రాంతాలలో డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ కళాశాలలు లేవు. అందుకే స్కిల్ సెంటర్ల ద్వారా శిక్షణ పొంది ప్రైవేట్ ప్రభుత్వ సెంటర్లలో ఉపాధి పొందాలని కోరుతున్నాం.

రాజేందర్ కల్వకుర్తి

అధిగమించాలంటే శిక్షణ తప్పనిసరి. మహిళలకు టైలరింగ్ ఎంబ్రాయిడరీ డైరీ ఫార్మ్ ఫుడ్ ప్రాసెస్ వంటి వాటిలో శిక్షణ నేర్పించాలి. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరుతున్నాం.

చదువుకున్న వారికి నైపుణ్యత ఉండడం లేదు



ఎద్దు ఉన్నోడికి బుద్ధి లేదు బుద్ధి ఉన్నోడికి ఎద్దు లేదు అన్నట్లుగా అత్యున్నత చదువులు చదివిన వారికి నైపుణ్యత ఉండడం లేదు. దీంతో అనేకమంది ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలకు దూరంగా ఉంటున్నారు. ఎంబిబిఎస్ పూర్తయినంత మాత్రాన డాక్టరు బాధ్యతలు సరిపోవు. ప్రాక్టీస్ చేయడం ద్వారానే నైపుణ్యం చేకూరుతుంది. ఇంతటి సకార్యాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మొదలుపెట్టడం హర్షనీయం.

డాక్టర్ రమ్య, కల్వకుర్తి .

ఆర్థికంగా ఎదగాలంటే నైపుణ్యం తప్పనిసరి



ఒక మనిషి ఆర్థికంగా ఎదగాలంటే వానిలో నైపుణ్యత ఉండాలి. నైపుణ్యత ద్వారానే ఉద్యోగంతో పాటు ఉపాధి లభిస్తుంది. అనేకమంది పేద విద్యార్థులు చదువును మధ్యలోనే వదిలేస్తున్నారు. నల్లమల అటవీ ప్రాంతమైన అచ్చంపేటలో యువత నిర్వీర్యంగా ఉంది. ఇక్కడ పరిశ్రమలు లేవు ఉపాధి అవకాశాలు అంతకన్నా లేవు. అందుకే సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి మొదలుపెట్టిన స్కిల్ డెవలప్మెంట్ చర్య హర్షనీయం.

రమాకాంత్,మాతృభూమి స్వచ్ఛంద సంస్థ, అచ్చంపేట

భక్తులకు భారంగా మారిన లడ్డు ప్రసాదం..

- తన పబ్లిసిటీ కోసం భక్తులపై పెనుబారం.
- ప్లాస్టిక్ ప్యాకింగ్ లో లడ్డు.. పేపర్లలో పులిహోర.
- దిక్కున్న చోట చెప్పుకోండి అంటున్న టెండర్ దారు
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు. -ఈఓ.

నవతెలంగాణ - ఊరుకొండ

అధికారుల అలసత్వం.. ప్రజా ప్రతినిధుల పట్టింపు లేని ధోరణి మూలంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద అంగరంగ వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల్లో(జాతర) లడ్డు ప్రసాదాలు భక్తుల పాలిట పెను భారంగా మారాయి. ఏళ్ల తరబడి ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో తమ స్వార్థ ప్రయోజనాల కోసం తమ టెండర్ పేర్ల పబ్లిసిటీ కోసం ప్రస్తుతం లడ్డు ప్రసాదం కొనసాగిస్తున్న టెండర్ దారు ప్లాస్టిక్ ప్యాకేజీతో 3 లడ్లకు 50 రూపాయలు, 6 లడ్లకు 100 రూపాయలు అంటూ దేవాలయానికి వచ్చిన భక్తులపై పెనుబారం మోపుతున్నారని భక్తులు వాపోతున్నారు. పులిహోర ప్యాకేజీ పేపర్లలో చేయడం వల్ల ఒక రకమైన



వాసన వస్తుందని భక్తులు వాపోతున్నారు. జనవరి 25న బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా భక్తులు లడ్డు ప్రసాదం కోసం కౌంటర్ దగ్గరకు వెళ్లగా.. 50 రూపాయలకు మూడు లడ్లు.. 100 రూపాయలకు ఆరు లడ్లు ప్యాకేజీ తో పాటు చిన్న క్యారీ బ్యాగ్ ఇచ్చి పంపుతున్నారని.. నిరుపేదలైన భక్తులు ఒకటి లేదా రెండు లడ్లు ఇవ్వమంటే అలా ఇవ్వడం కుదరదు.. లక్షల రూపాయలు టెండర్ లో పెట్టి టెండర్ దక్కించుకున్నాము.. దిక్కున్న చోట చెప్పుకోమని టెండర్ దారు మండిపడుతున్నట్లు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయ కమిటీ చైర్మన్ నారెడ్డి సత్యనారాయణ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు లడ్డు ప్రసాదాలు భక్తులు ఎన్ని అడిగితే అన్ని ఇవ్వాలని టెండర్ దారునికి చెప్పినప్పటికీ.. ఏమాత్రం పట్టించుకోవడంలేదని పలువురు భక్తులు వాపోతున్నారు. మీరు చెప్పేది మీరు చెప్పండి.. నేను చేసేది నేను చేస్తా.. అన్నట్లుగా లడ్డు ప్రసాదాల టెండర్ దారు వ్యవహరిస్తున్నాడని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పలువురు భక్తులు, శివ స్వాములు తమ గోడును ఆంజనేయస్వామికి వెల్లబోసుకుంటున్నారు. లడ్డు ప్రసాదాల విక్రయాల్లో టెండర్ దారు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నరని పలువురు భక్తులు విమర్శిస్తున్నారు. దేవాలయ కమిటీ మెంబర్ విజేందర్ లడ్డు ప్రసాదం కోసం కౌంటర్ దగ్గరకు వెళ్లగా తనకు కూడా ఒకటి రెండు ఇవ్వడం కుదరదని.. నీకు దిక్కున్న చోట చెప్పుకోమని టెండర్ దారులు మాట్లాడడం విడ్డూరంగా ఉంది. ఈ విషయంపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, దేవాలయ పాలకమండలి తక్షణమే స్పందించి భక్తులకు భారంగా మారిన లడ్డు ప్రసాదం విక్రయాలను గతంలో మాదిరిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.



టెండర్ దారు స్వార్థం కోసం భక్తులను మోసం చేయొద్దు..



శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న లడ్డు ప్రసాదం విక్రయాలు ఈ సంవత్సరం గతానికి భిన్నంగా 3 లడ్లు.. 6లడ్లు ప్యాకింగ్ చేసి 100 రూపాయలు వసూలు చేయడం విడ్డూరంగా ఉంది. పాలకమండలి సభ్యులు ఎంత చెప్పినా కుక్క తోక వంకర అన్న చందంగా వ్యవహరిస్తున్నారని ఆయన వాపోయారు. ఈ విషయంపై సంబధితశాఖ అధికారులు స్పందించి భక్తుల వద్ద అధిక డబ్బులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- దేవాలయ కమిటీ మెంబర్ విజేందర్.

లడ్డు ప్రసాదాలు గతంలో మాదిరిగా విక్రయించాలి..



దైవదర్శనానికి.. స్వామివారి ఆశీర్వాదం కోసం ఆలయానికి వచ్చిన భక్తులకు లడ్డు ప్రసాదాలు కవర్ ప్యాకేజీలో ప్యాకింగ్ చేసి ఎక్కువ డబ్బులు వసూలు చేయడం సరికాదు. భక్తులను ఇబ్బందులకు గురి చేస్తే పుట్టగతులు ఉండవు. ఈ విషయంలో ఎంతవరకైనా వెళ్లి వారిపై చర్యలు తీసుకునేలా చూస్తామన్నారు.

- తిరుమణి అరవింద్ గౌడ్, ఊరుకొండ పేట భక్తుడు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు..

దేవాదాయశాఖ నిబంధనల ప్రకారం లడ్డు ప్రసాదాలు విక్రయించాలి. భక్తులు ధనికులు, పేదవారు అందరూ దేవాలయానికి వస్తారు కాబట్టి ఒక లడ్డు అడిగిన రెండు లడ్లు అడిగిన ఇవ్వాలి. ఒక లడ్డు నిబంధనల ప్రకారం 15 రూపాయలకి విక్రయించాలి. అలా కాకుండా ఆలయానికి వచ్చిన భక్తుల వద్ద ప్యాకింగ్ చేసి మూడు లడ్లు 50 రూపాయలు, 6 లడ్లు 100 రూపాయలు అంటూ అధిక డబ్బులు వసూలు చేస్తే.. నిబంధనలు ఉల్లంఘించి భక్తులను ఇబ్బందులకు గురిచేసి అధిక ధరలకు విక్రయిస్తే దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం లడ్డు ప్రసాదం కౌంటర్ సీజ్ చేస్తామన్నారు. టెండర్ దారు పై తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

- కార్యనిర్వాహణాధికారి సత్యచంద్రారెడ్డి.

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు




నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

2024 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్కృష్ట , అతి ఉత్కృష్టా సేవ పతకాలలో జిల్లా నుంచి ఎంపికైన 9 మంది అధికారులలో 8 మంది అధికారులకు సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్పీ టీ. శ్రీనివాసరావు సేవ పతకాలను అందజేయగా సోమవారం ఆలంపూర్ సీఐ రవి బాబుకి ఎస్పీ తన ఛాంబర్‌లో సేవ పతకాన్ని అందజేశారు. అలాగే 2024 సంవత్సరానికి శాంతినగర్ సీఐ టాటా బాబు, ఆలంపూర్ సీఐ జి. రవి బాబు అందించిన ఉత్తమ సేవలకు గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని ప్రశంసాపత్రాలను సోమవారం ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వై. మొగిలయ్యా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

మండలం విటలాపురం గ్రామ వ్యవసాయ శాఖలో ఏ ఈ ఓ గా పని చేసే ఎం భాస్కర్ ఉత్తమ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. జిల్లా కేంద్రంలోని పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే అవార్డులో భాగంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన భాస్కర్‌కి కలెక్టర్ బీఎం సంతోష్ కుమార్, ఎస్పీ శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్న భాస్కర్‌కు అధికారులు, తోటి ఉద్యోగులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

నేతన్నకు చేయూత స్కీంలో కుంభకోణం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ప్రవేశపెట్టిన నేతన్నకు చేయూత (త్రిఫ్ట్ ఫండ్) స్కీం నందు దాదాపు రూ. 70 నుంచి 80 లక్షల వరకు ఫ్రాడ్ జరిగినట్లు ప్రియదర్శిని మహిళా చేనేత సహకార సంఘం అధ్యక్షురాలు బుధార్పు సత్యమ్మ ఆధ్వర్యంలో చేనేత కార్మిక సంఘం నాయకులు సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన జియో టాక్ నెంబర్లను చేనేత కార్మికులకు తెలియకుండా ఆ నెంబర్ పై కోట్ల రూపాయల చీరల వ్యాపారం చేసేటటువంటి వ్యాపారులు చేనేత కార్మికుల ముసుగులో లక్షల రూపాయలు లబ్ధి పొందడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయంపై విచారణ జరిపించి ఇందుకు పాల్పడిన వారిపై చేనేత జైళి శాఖ అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని ఈ ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయాలని కలెక్టర్‌కు విన్నవించారు.

పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

- పీఆర్‌టీయూటీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ రించాలని పీఆర్‌టీయూ టీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్‌కు పీఆర్‌టీయూ టీఎస్ గద్వాల మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర, జిల్లా శాఖల ఆదేశాను సారం కేంద్ర ప్రభు త్వం కాంట్రిబ్యూషన్ పెన్షన్స్ స్కీం బదులుగా తీసుకొచ్చిన ఏకీకృత పెన్షన్స్ స్కీంను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులందరికీ సామాజిక , ఆర్థిక భద్రత కల్పించే ఓల్డ్ పెన్షన్ స్కీంను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో గద్వాల మండల శాఖ అధ్యక్షులు ఈదన్న, ప్రధాన కార్యదర్శి బీ. కృష్ణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు..

మినీ ప్రదర్శనను జయప్రదం చేయండి

- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ


ధరూర్‌లో..

నవతెలంగాణ - ధరూర్/గట్టు

లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు మినీ ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ కోరారు. సోమవారం ధరూర్, గట్టు మండల కేంద్రాల్లో వేర్వేరుగా ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ , జిల్లా నాయకులు ఇమ్మానియేల్‌లు పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ గద్వాల జిల్లా కేంద్రా నికి విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. అట్టి లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు మినీ ప్రదర్శన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో నిర్వహిస్తున్న సమావేశంలో జిల్లాలోని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ, ఎమ్మెస్ ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు , మండ లం, గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలను భారీ ఎత్తున తరలించి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ గంజిపేట పరుశురాం మాదిగ, చింతరేవుల ఆంజనేయులు, జోగు లమ్మ గద్వాల జిల్లా దళిత జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు దాద పోగు వెంకటన్న , ఎమ్మార్పీఎస్ నాయకులు డీ వై.రామన్న ,సత్యన్న, సంజీవ్,ఉడుత రామన్న, లింగన్న, కరెప్ప, తిక్కన్న., గోవింద్., వెంకటన్న, గోకరన్న, అంజి, నర్సింహా, శ్రీరాంలు , గట్టులో ముక్కెరన్న మాదిగ. దేవన్న, డేవిడ్, చెన్నయ్య, సామెల్, నాగరాజు, సుమిత్ర, దావీదు, రత్నం, బుడ్డన్న, రంగన్న, రాముడు, కేశన్న తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి


- స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

నవతెలంగాణ - మల్దకల్

క్రీడలు ఆత్మవిశ్వాసాన్నిమానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంత్ నాయుడు అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని తాటికుంట గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతోనే మానసికోల్లాసం అన్నారు.ఈ కార్యక్రమంలో బహుమతి దాత పెద్ద మధు సూదన్ గౌడ్ తాటకుంట మాజీ ఉప సర్పంచ్ వీరేష్ గౌడ్ కుర్వ సోమన్న , కర్వ అంజి మోహన్ గౌడ్ , పుణ్యమూర్తి, కిరణ్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగ నిర్వహణ సంతృప్తినిచ్చింది

- జూనియర్ అసిస్టెంట్ ఇ.లక్ష్మన్న



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ ఉద్యోగ నిర్వహణ సంతృప్తినిచ్చిందని నీటిపారుదల శాఖ లోని 3వ డివిజన్ లోని 5వ సబ్ డివిజన్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఇ.లక్ష్మన్న సోమవారం నవతెలంగాణకు తెలిపారు. లక్ష్మన్న 1990 మార్చి 9న నీటిపారుదల శాఖలో నంది మల్ల డివిజన్‌లో ఆఫీస్ సబార్డినేటర్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.అక్కడ ఒక సంవత్సరం పాటు బాధ్యతలు నిర్వర్తించి 1991లో గద్వాలకు ఎల్ ఏ ఆర్ డివిజన్ కు బదిలీ అయ్యారు. 1993 వరకు గద్వాలలో ఆఫీస్ సబార్డినేటర్‌గా పనిచేసి 1993లో ప్రమోషన్‌లో భాగంగా రేవులపల్లికి జూనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. 2001లో తిరిగి ఎల్ ఏ ఆర్ డివిజన్ లోని సబ్ డివిజన్ లో 2012 వరకు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారు. 2012 లో రేవులపల్లి డివిజన్‌లో 2015 ఆగస్టులో మహ బూబ్‌నగర్‌కు బదిలీపై వెళ్లారు. అక్కడి నుంచి నాగర్ కర్నూల్ కు బదిలీ అయ్యి అక్కడి నుంచి 2017లో తిరిగి గద్వాలకు వచ్చారు. 2019 వరకు డివిజన్ నెంబర్ 2 లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారు. 2020లో అల్లంపూర్ సబ్ డివిజన్ నంబర్ 4కు బదిలీపై వెళ్లారు. అక్కడి నుంచి 2024 జులై 31న ఇరిగేషన్ డివిజన్ నెంబర్ 4 నుంచి 2024 ఆగస్టు 1కి డివిజన్ 3కి బదిలీ పై వచ్చారు. ఇప్పటి వరకు సబ్ డివిజన్ 5లో పదవీ బాధ్యతలు నిర్వర్తించి 2025 జనవరి 31న పదవీ విరమణ పొందుతున్నారు. లక్ష్మన్నకు భార్య సువర్ణ, కుమారుడు రణధీర్ ఉన్నారు. గతంలో కుమార్తె ప్రతిభ అనారోగ్యంతో మృతి చెందారు. పదవీ విరమణ అనంతరం కుటుంబసభ్యులతో కాలక్షేపం చేస్తానని తెలిపారు.

ప్రజావాణికి 55 ఫిర్యాదులు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి 55 ఫిర్యాదులు అందాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావులకు అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, ప్రజల సమస్యలను పరిష్కరి ంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాణ్యమైన సేవలు అందించాలి : ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లాలోని అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సోమవారం నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలెమ్‌తో కలిసి జిల్లా అధికారులు, పోలీసులతో ఆఫ్ ఇయర్లీ సమన్వయ సమావేశం నిర్వహించి జిల్లా అభివృద్ధి చెందడానికి అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. జిల్లాలో అక్రమ వ్యాపారాలు అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ రైస్, అక్రమ మద్యం, గంజాయి డ్రగ్స్, గుట్కాలు, అక్రమ మానవ రవాణా జరుగకుండా మొదలగు వాటిపై వారానికి, నెలకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి దానికి అనుగుణంగా అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహి ంచాలని సూచించారు. ముందుగా ఎస్పీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గత రెండు సంవత్సరాలలో జరిగిన నేరాలు, ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు వాటికి సంబంధించి వివరాలను వివరించారు. జిల్లాలో నేరాలను అదుపు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై (పీపీల) న్యాయధి కారుల సలహాలు, సూచనలు, డాక్టర్లతో సమన్వయం కలిగి ఉండి కోర్టులో నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నేరస్తులకు శిక్ష పడి నప్పుడే ప్రజలకు అధికారులపై నమ్మకం కుదురుతుందని, నేరస్తులు నేరం చేయాలంటే భయపడతారన్నారు. జిల్లాలో నేరాల అదుపునకు పెట్రోలింగ్ నిరంతరం నిర్వహించాలని, ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని బోర్డర్ చెక్పోస్టుల దగ్గర క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. జిల్లా పరిధిలో మహిళలు, చిన్న పిల్లలపై దాడులను అరికట్టాలని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో బాల్య వివాహాలపై డ్రగ్స్ గంజాయి, సైబర్ నేరాలు మొదలగు వాటిని అరికట్టడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ముఖ్యంగా సీసీ కెమెరాలు గ్రామాల్లో పట్టణాలలో కచ్చితంగా ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. నారాయణపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి జిల్లా పరిధిలో అందరి అధికారుల సమన్వయంతో జాతీయ రహదారి, స్టేట్ రహదారులపై బ్లాక్ స్పాట్స్ దగ్గర సైన్ బోర్డ్స్ ఏర్పాటు అలాగే పోలీసు అధికారులు, ట్రాన్స్పోర్ట్ అధికారులు కలిసి సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించాలని, రహదారి భద్రత నియమాలు పాటించని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఓవర్ లోడింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు జరగకుండా నెలకు కార్యాచరణ రూపొందించి సమన్వయంతో అధికారులు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అలాగే పోలీసు, ఎక్సైజ్ పోలీస్ అధికారులతో జిల్లా పరిధిలో సంయుక్త దాడులు నిర్వహించాలని సూచించారు. జిల్లా పరిధిలో భూతగాదాలను అరికట్టడానికి మండల పరిధిలో పోలీసు, రెవెన్యూ అధికారులు సమన్వయం కలిగి ఉండలని ఫిర్యాదుదారుల సమస్యలు పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని, రెవెన్యూ, సివిల్ సప్లై, మైనింగ్ అధికారులకు సూచనలు ఇస్తామని అడిషనల్ కలెక్టర్ బెన్ షాలెమ్ తెలిపారు. ఫారెస్ట్ అధికారులు అక్రమ కల్ప రవాణాను నివారించాలని, జంతువుల పై దాడులను అరికట్టాలని అందుకు సంబంధించి లోకల్ పోలీసుల సహకారంతో చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ అధికారి ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్ ప్రసాద్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్, డీటీఓ మేఘ గాంధీ, డీఎంహెచ్ఓ కే.సౌభాగ్య లక్ష్మి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సురేష్, ఆకుల బాలప్ప ముదిరాజ్, మెనూ శ్రీ, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, చంద్రశేఖర్, రాజేందర్ రెడ్డి, దస్రు నాయక్, ఎస్సైలు, డీసీపీఓ అధికారులు ఎక్సైజ్ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌తో ..

ఉద్యోగ,ఉపాధ్యాయులకు అన్యాయం : పీఆర్‌టీయూటీఎస్




నవతెలంగాణ - నారాయణ పేట

యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌తో ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని పీఆర్‌టీ యూ టీఎస్ జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1, 2025 నుంచి కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) నుంచి ఏకికృత పెన్షన్ స్కీం కు (యూపీఎస్) కు మార్చుతు గేజిట్ విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ స్కీంలో చేరకుండా నేరుగా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానంలోకి రావాలని కోరుతూ సోమవారం నారాయణపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో తహసీ ల్దార్లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సంద ర్భంగా పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేస్తూ కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలనీ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో వారి మేనిఫెస్టోలో ప్రకటన చేసినట్లు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేస్తున్నాయని, ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యూపీఎస్‌లో చేర కుండా నేరుగా సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ లో చేరా లని కోరారు. కార్పొరేట్లకు వంతనపాడుతూ ఓపీఎస్ ను రద్దు చేసి సీపీఎస్, ఓపీఎస్‌లను తెచ్చిన మేధావి ఆర్థికవేత్తలు పునరాలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ మండల అధ్యక్షులు ఎం.రఘువీర్, ప్రధాన కార్యదర్శి ఎం.జనార్దన్, ప్రధాన కార్యదర్శి జహీరోద్దీన్, పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర బాధ్యులు కే. శ్రీనివాస్, నరేష్, నర్సింగ్ రావు, సత్య నారాయణ, వెంకట్రాములు, రాములు, సాయిలు,శ్రీనివాస్, జయశ్రీ, సురేందర్, రాకేష్, అ ర్చన, ఐశ్వర్య, వెంకటప్ప, అనిత, మహేష్,అనిల్, సాయినాథ్, నర్సిములు,వెంకటయ్య, ఖాలీద్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన యూపీఎస్ పెన్షన్ స్కీమ్‌ను వ్యతిరేకిస్తూ పాత పెన్షన్ స్కీమ్ సాధనే ఏకైక మార్గం అని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కోరం గోవర్ధన్ అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యంలో తహసీల్దార్ చింతా రవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని, ఆ హక్కు కేవలం 2004 సెప్టెంబర్ 1కు ముందు ఉన్న పాత పెన్షన్ స్కీమ్ ద్వారానే సాధ్యం తప్పా ఇటువంటి యూపీఎస్ ఏకీకృత పెన్షన్ స్కీం లా ద్వారా ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభు త్వం తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరు ద్ధరించే విధంగా ప్రభుత్వానికి తెలియ జేయాలన్నారు, వెంటనే పాత పెన్షన్ స్కీమ్‌నీ అమలు చేసి ఉద్యో గుల వృద్ధాప్య దశలో గౌరవంగా బతికే విధంగా అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధా న కార్యదర్శి నరసిం హారెడ్డి , రాష్ట్ర మహిళా సహా అధ్యక్షురాలు సభా సుల్తానా , గౌరవ అధ్య క్షులు ఫజల్, భాస్కర్ గుర్నాథ్ అబ్దుల్ సలాం, సురేష్ , సంతోష్, మహేష్, రాములు , గణప నాగేందర్ , జయశ్రీ , రమాదేవి , జయలక్ష్మి మాధురి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - క్రిష్ణా

పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర, జిల్లా శాఖ ఆదేశాల మేరకు.. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ కృష్ణ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ బీ.వెంకటేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి ఎం ఆర్ అజయ్, గౌరవ అధ్యక్షులు ఎస్. శివరాజ్, కార్యదర్శి వీ. రామకృష్ణ, సభ్యులు ఎస్ తాయప్ప, అఖిల్, మోహన్, సీపీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి : ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి ఫిర్యాదులను ఎస్పి యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 10 ఫిర్యాదులను స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించ వలసిందిగా సంబంధిత సీఐ, ఎస్ఐ లకు సూచించారు.భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్క రించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారదని, చట్టాన్ని ఉల్లంఘించరాదని, పోలీస్ స్టేషన్లకు, ప్రధాన కార్యాలయాలకు వెళ్లేవారు మధ్యవర్తులను తీసుకు వెళ్లరాదని, బాధితులు మాత్రమే ధైర్యంగా వెళ్లి ఫిర్యాదు చేయాలని ఫిర్యాదు దారులకు ఎస్పీ తెలిపారు. పోలీసులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని ఒకవేళ పెండింగ్ ఉంటే అందుకు సంబంధించి సమాచారాన్ని ఫిర్యాదు దారులకు తెలియజేయాలని వీలైనంతవరకు ఫిర్యాదులను వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

ఫిర్యాదుల పరిష్కారానికి కృషి : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి ఫిర్యాదుల పై చట్ట ప్రకారం చర్యలు తీసు కునేల పోలీస్ శాఖ కృషి చేస్తుందని ఎస్పీ టీ శ్రీనివాసరావు ఐపీఎస్ అన్నారు. ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాదితుల నుంచి ఎస్పీ ఏడు ఫిర్యాదులను గద్వాల్ ,ఆలంపూర్, శాంతి నగర్ సీఐ ల సమక్షంలో స్వీకరించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుల పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో సీఐ లను అడిగి వాటిని పరిష్కరి ంచేందుకు తగు సూచనలు చేసి వాటి నీ చట్టా ప్రకారం పరిష్కరించాలని సంబంధిత ఎస్ఐలకు ఫోన్‌చేసి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు నిర్భ యంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియో గించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేల పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని, శాంతి భద్రతలు పరిరక్షిస్తూనే ప్రజలకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ కమ్యూనిటీ, తదితర అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తూ ప్రజలకు మరింత దగ్గరయ్యేల కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో నేరుగా ఫిర్యా దులు స్వీక రించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఫిర్యాదులలో భూవివాదాలకు సంబంధించి -04, ప్లాట్ ఆక్రమణకు సంబం ధించి 01, ఇతరఅంశాలకు సంబంధించి 02 పిర్యాదులు అందాయని తెలిపారు.

యూజీసీ ముసాయిదా నిబంధనలను రద్దు చేయాలి : ఏఐఎస్ఎఫ్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉన్నత విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చేయాలనే నిర్ణయాన్ని బీజేపీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నాయకులు సోమవారం జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎంఎల్‌డీ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఎదుట యూజీసీ నిబంధనలను తక్షణమే విరమించుకోవాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగాన్ని ప్రవేటికరణ,కార్పొరేటికరణ చేయాలని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. వైస్ ఛాన్సలర్ల నియామకాలను గవర్నర్లకు అప్పజెప్పే నిర్ణయాన్ని బీజేపీ ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. అలాగే వైస్ ఛాన్సలర్ల (వీసీ) నియామకంలో సరైన విద్యార్హత లేని వారిని నియమించాలనే ఆలోచనల విధంగా ఈ నిబంధనలు ఉన్నాయని వైస్ చాన్సలర్ల,అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు సంబంధించిన నిబంధనల మార్పుల కోసం ఇటీవల యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్(యూజీసీ) జారీ చేసిన ముసాయిదా ప్రతిపాదనలు మన ఉన్నత విద్యారంగానికి ప్రమాదకరమైనవని, ఇది స్పష్టంగా మన ఉన్నత విద్యను అనగదొక్కే ప్రయత్నమని ప్రతిష్టాత్మక యూనివర్సిటీ సంస్థలలో అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్ అనుకూల మూలకాల ప్రవేశాన్ని సులభతరం చేయాలని బీజేపీ ప్రయత్నిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యారంగానికి చెందిన వ్యక్తులను కాకుండా ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తులను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్,ప్రొఫెసర్ల గా నియమించి మొత్తం విద్య వ్యవస్థను నాశనం చేయాలనే కుట్రకు బీజేపీ ప్రయత్నిస్తుందని అన్నారు. దీంతో విశ్వవిద్యా లయాలను ఫ్యాక్టరీలుగా నడిపించే, విద్యార్థులను కార్మికులుగా మార్చాలనే ప్రయత్నమని, ఎట్టి పరిస్థితులలోనూ విశ్వవిద్యాలయాలలో నిబంధ నలను బలవంతంగా అమలు చేయరాదు అన్నారు. ఈ ప్రతిపాదనలతో ముఖ్యంగా మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఎం.ఈ), మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.టెక్)లో కనీసం 55శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ ఉన్న వ్యక్తులు అర్హత సాధించకుండానే అసిస్టెంట్ ప్రొఫెసర్ల స్థాయికి నియమించే పద్ధతిని ప్రవేశ పెట్టాలని చూస్తుందని, దీంతో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి, విద్యార్థుల భవిష్యత్తును పూర్తిగా నాశనం చేయడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీసీల నియామకాలకు గవర్నర్ చేతిలో పెట్టి రాష్ట్ర హక్కులను ,యూనివర్సిటీ హక్కులను బీజేపీ ప్రభుత్వ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తన అధీనంలో ఉంచుకోవాలని చూస్తుందని అన్నారు.ఈ యూజీసీ ముసాయిద నిబంధనలు ద్వారా విద్యా వ్యవస్థను రాజకీయ ఆర్థిక అంశాలకు అనుగుణంగా మార్చుకోవాలని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఈ ప్రతిపాదనలు విద్యారంగానికి చాలా ప్రమాదకరమని, వీటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నవీన్, అశోక్,వీరశేఖర్, తిరుమల్, నరసింహులు, వినోద్, గురు స్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో కందుల కొనుగోలు కేంద్రాన్ని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సోమ వారం ప్రారం భించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ సహ కార సంఘం లిమిటెడ్ ఆధ్వ ర్యంలో ఈ కందుల కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే కందులు విక్రయించి క్వింటాకు రూ.7,550 మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జి రాధమ్మ , వైస్ చైర్మెన్ గణేశ్ కుమార్, డైరెక్టర్లు శాలం , మొహమ్మద్ ఫయాజ్ , మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



హాస్టల్ వార్డెన్‌కు అవార్డు



ఊట్కూర్ : 100శాతం ఫలితం సాధించి జిల్లాలో మొదటిస్థానంలో నిలిపి ందుకు కృషి చేసిన హాస్టల్ వార్డెన్ జగదీశ్వర్ రెడ్డికి కలెక్టర్ అవార్డ్‌ను అంద జేశారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో 2024 సంవత్సరంలో పదవ తర గతి లో 19 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 19 మంది ఉత్తీర్ణులు కావటంతో ఎస్సీ బాలుర హాస్టల్ వార్డెన్‌కు కలెక్టర్ చేతుల మీదగా అవార్డు తీసుకోవడం పట్ల తోటి హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.